ప్రకాశం జిల్లా తేది: 15.04.2024

**ప్రకాశం- నంద్యాల బార్డర్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు**

**ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలి: జిల్లా ఎస్పీ గారు**

వాహనాలు తనిఖీ తీరును క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి, తనిఖీ చేయవలసిన విధివిధానాలపై సిబ్బందికి పలు సూచనలు జారీ, చెక్ పోస్ట్ వద్ద నిరంతర తనిఖీలు చేపడుతూ అక్రమ మద్యం, నగదు మరియు ఇతర ప్రలోభ వస్తువులు రవాణాకు అడ్డుకట్ట వేయాలి, సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదు మరియు మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోకి నగదు, మద్యం, ప్రలోభపరిచే ఉచిత వస్తువులు మొదలగు వాటి అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ గారు గిద్దలూరు పీఎస్ పరిధిలో దిగువమెట్ట వద్ద ఏర్పాటు చేసిన ప్రకాశం- నంద్యాల బార్డర్ చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. తనిఖీలు చేసిన వాహనాల రిజిస్టర్ ను చెక్ చేసి చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తనిఖీ చేయవలసిన విధివిధానాలపై పలు సూచనలు జారీ చేసారు. చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల్లో ప్రజలను ప్రలోభాలకు గురి చేయుటకు అక్రమంగా నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, బహుమతులు మొదలగునవి రవాణా కాకుండా ప్రతి వాహనాన్ని వదలకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, తనిఖీల్లో పట్టుబడిన నగదు, నగలు, మద్యం మొదలగునవి గురించి అధికారులకు తెలియపరిచి తదుపరి చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించకుండ అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 18 చెక్ పోస్ట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్ట్ ల వద్ద సీసీ కెమెరా పర్యవేక్షణ ఉంటుందని, చెక్ పోస్ట్ లు, కంట్రోల్ రూమ్ మధ్య పటిష్ట కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి మద్యం, డబ్బు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదు మరియు మద్యాన్ని రవాణా చేస్తూ పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అత్యవసర వైద్యం, కళాశాలల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలు చూపించాలని, ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు.

ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, ట్రైనీ డిఎస్పీ  షేక్ షహబాజ్, గిద్దలూరు సీఐలు డి.ప్రసాద్, సోమయ్య మరియు సిబ్బంది ఉన్నారు.










